## పోచమ్మపండుగ వేడుకలో మాజీ మంత్రి

తండావాసులతో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 2: మండలంలోని చిట్టె బోయిపల్లి తండాలో తండావాసులు బుధవారం పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకకు హాజరైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డికి తండావాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవతను మాజీ మంత్రి దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మాజీ మంత్రిని మాజీ జెడ్పీటీసీ జయప్రద శాలువాతో సన్మానించారు. అదేవిధంగా పట్టణంలో జరిగిన పలు శుభాకార్యాల్లో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రణీల్ ఠాకూర్, దశరథం, మురళి, వీరేశ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్ర: ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 2: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఏఐసీసీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్‌లోని పాతపాల మూరులో బుధవారం నిర్వహించిన జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే రాజ్యాంగం మార్చాలనే కుట్ర చేస్తుందన్నారు. వీధి, పట్టణం, గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి రాజ్యాంగానికి జరు గుతున్న ప్రమాదాన్ని వివరి స్తామని కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎన్‌పీ.వెంకటేశ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో పేదల ఇంట్లో ఆనందం



కౌకుంట్లలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదల కుటుంబాల్లో ఆనంద నింపుతుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని 8, 9 షాపుల్లో సన్న బియ్యాన్ని అదనపు కలెక్టర్ మోహన్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

### కౌకుంట్ల మండలంలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 2: కౌకుంట్ల మండల కేంద్రంతోపాటు చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో ఎమ్మెల్యే జీఎమ్మార్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రెహమాన్, ఎంపీడీవో శివప్రసాద్, మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

ఎస్పీకి చెక్కు అందజేస్తున్న ఎంఎన్ఆర్ ప్రతినిధులు మద్ది ఆనంతరెడ్డి, యాదిరెడ్డి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయని ఎస్పీ జానకి అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎంఎన్ఆర్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున రూ.లక్ష విరాళం చెక్కును డైరెక్టర్ మద్ది అనంతరెడ్డి , వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ద్వారా పట్టణంలోని ముఖ్యమైన రహదారులు, ప్రధాన కూడళ్లు జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాలు, స్కూల్స్ , కాలనీలు మొదలైన చోట్ల నిరంతర నిఘా ఉంచే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎంఎన్ఆర్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో భద్రతా ఏర్పాట్లకు అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు కలిసికట్టుగా సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలతో నేరాలు తగ్గడమే కాకుండా, ఏదైనా ఘటన జరిగితే నేరస్తులను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

### జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్టు అమలు

మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు ఈనెల 30 వరకు పోలీసు యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ జానకి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు యాక్టు అమలులో ఉన్నంత కాలం జిల్లాలో సబ్ డివిజినల్ పోలీసు అధికారి, పోలీసు ఉన్నతాధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి బహిరంగ సభలు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని, నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరానికి పురిగొల్పే ఎలాంటి ఆయుధాలను వాడరాదని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కల్పించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లు, జనసమూహం పోగవ్వడం వంటివి నిషేధమన్నారు. లౌడ్ స్పీకర్, డీజేలు నిషేదమని, నింబధనలు ఎవరైనా ఉల్లంఘించినా 30 పోలీసు యాక్టు 1861 కింద శిక్షార్హులవుతారని ఎస్పీ హెచ్చరించారు.

# ముగిసిన 'పది' పరీక్షలు

- చివరి రోజు కేంద్రాల వద్ద సందడి వాతావరణం
- కేరింతలు కొడుతూ బయటకు వచ్చిన విద్యార్థులు
- ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

దేవరకద్రలో పరీక్ష రాసి బయటికొస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 2: పదో తరగతి పరీక్షలు బుధవారం ముగిశాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్ద కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. దీంతో ఆయా కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్చి 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మహబూబ్‌నగర్‌లో కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి, డీఈవో ప్రవీణ్‌కుమార్ తోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక తనిఖీ బృందాలు కేంద్రాలను రోజూ తనిఖీలు చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సాంఘికశాస్త్రం పేపర్‌కు 37మంది మాత్రమే గైర్హాజరయ్యారు. మొత్తం 12,776 మంది విద్యార్థులకు 12739 మంది పరీక్ష రాశారు. హాజరు 99.71శాతం నమోదైంది. కేంద్రాలను అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్, డీఈవో ప్రవీణ్‌కుమార్, విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు.

### నారాయణపేట జిల్లాలో..

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 2: పేట జిల్లా వ్యాప్తంగా 38 రెగ్యులర్,1 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 7,635 మంది విద్యార్థులకుగానూ 7,617 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 18మంది గైర్హాజరయ్యారు. నలుగురు ప్రైవేటు విద్యార్థులకు ఇద్దరు పరీక్ష రాశారు. డీఈవో గోవిందరాజులు 5 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే స్టేట్ అబ్జర్వర్‌లు 8 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో తెలిపారు. నేడు 10 పరీక్ష కేంద్రాల్లో ఒకేషనల్ పరీక్షలు జరుగనున్నాయి.

### మాగనూర్, మక్తల్ మండలాల్లో..

మాగనూర్/మక్తల్ ఏప్రిల్ 2: ఇటీవల నిర్వహించిన 10వ తరగతి పరీక్షలు బుధవారంతో ముగిసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌చారి, డీఈవో మహేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు విద్యార్థులు మొదటినుంచి 245గానూ 245మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారని పేర్కొన్నారు. విద్యార్థులు 7పరీక్షలు చాలా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడ్డాయని విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు రాశారని, పరీక్షలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా విద్యార్థులు ఆనందంతో బయటకొచ్చి గంతులు వేశారు. అనంతరం ఎగ్జామ్ పరీక్ష పత్రాలను మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

### దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, ఏప్రిల్ 2: మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు ముగిసినట్లు ఎంఈవో బలారాం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, శ్రీవాణి శిశుమందిర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో బుధవారం మొత్తం 680మంది విద్యార్థుకు 680 మంది హాజరైనట్లు తెలిపారు.

హమ్మయ్యా.. పరీక్షలు ముగిశాయంటూ వెళ్తున్న విద్యార్థినులు

పేపర్ ఈజీగా వచ్చింది.. అంటూ ఆనందం పంచుకుంటున్న విద్యార్థినులు

# బహుజన పోరాట యోధుడు పాపన్నగౌడ్

- కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 2: మత, జాతి విభేదాలు లేకుండా బహుజనుల సమాజ నిర్మాణానికి అలుపెరగని పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ విజయేందిర బోయి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్‌వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఆయన విగ్ర హానికి కలెక్టర్ తోపాటు ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ఆనంద్‌గౌడ్, షబ్బీర్ అహ్మద్, బీసీ కార్పొరేషన్ అధికారి ఇందిర పాల్గొన్నారు.

### మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 2: మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సంఘాల నాయకులు, ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు, సోషల్ వెల్ఫేర్ డీడీ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం గడువు పొడిగింపు

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసేందుకు 14వరకు గడువు పెంచినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి తెలిపారు.

### సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలి

రేషన్‌కార్డు దారులు సన్నబియ్యం సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం వీరన్నపేట, బండ్లగని, బండమీదిపల్లి, కిసాన్‌నగర్, ఓబ్లాయపల్లి తదితర ప్రాంతాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఎస్‌వో వెంకటేశ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్‌యాదవ్, మునాఫ్, డీలరు తదితరులు పాల్గొన్నారు.

### ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలో తాసీల్దార్ చింతరవి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సూర్య ప్రకాశ్‌రెడ్డి, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, లింగం, యజ్ఞ దత్తు పాల్గొన్నారు.

### మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, ఏప్రిల్ 2 : మండల కేంద్రం తోపాటు బోయినపల్లి, దోనూర్, కొత్తూరు, చిల్వేర్, వల్ల పూర్ పుల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, సంపత్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, నాయకులు పాల్గొన్నారు.

### మాగనూర్ మండలంలో..

మాగనూరు, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని ఒకటో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డీఎస్‌వో బాలరాజ్ తాసీల్దార్ సురేశ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐ శ్రీశైలం రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి, చిత్రంలో ఎమ్మెల్యే యెన్నం

### కృష్ణ మండల కేంద్రంలో..

కృష్ణ, ఏప్రిల్ 2: పేదలకు ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం అందజేస్తుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్‌షాలం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో చౌకధర దుకాణంలో ప్రభుత్వ పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### జడ్చర్ల మండలంలో..

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 2: మున్సిపాలిటీ పరిధిలోని నిమ్మబావిగడ్డ రేషన్ దుకాణంలో బుధవారం సన్న బియ్యం పథకాన్ని కౌన్సిలర్ రహీం, 4వ వార్డులోనిలో కౌన్సిలర్ దేవా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఖయ్యూం, ఎక్బాల్, బాబర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో ప్రతిభ చాటిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలను సన్మానించిన యాజమాన్యం

- అభినందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరా బాద్, ఏప్రిల్ 2 (నమస్తేతెలంగాణ): టీజీపీఎస్సీ గ్రూప్-1 పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు పొంది కొలువులు సాధించిన తమ ఉద్యోగుల పిల్లలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో నారాయణపేట డిపోనకు చెందిన కండక్టర్ ఎరుకలి శ్రీనివాస్ కూతురు వీణ 118వ ర్యాంకును.. టీఐ-2గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహిమినా ఫైజ్ 126ర్యాంకును, వనపర్తి డిపోలో పనిచేస్తోన్న టీఐ-2 ఎస్.బాల్‌రెడ్డి, కండక్టర్ బి.పుష్పలతల కుమారుడు రాఘవేందర్‌రెడ్డి143 ర్యాంకును సాధించారు. హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం గ్రూప్-1లో మెరిసిన వీణ,ఫాహిమినా ఫైజ్, రాఘవేందర్‌రెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఘనంగా సన్మానించారు. అనంతరం అసమాన ప్రతిభ కనబరిచి గ్రూప్-1ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి సివిల్ సర్వీస్ కొలువులు భావించే గ్రూప్-1లో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజా రవాణా వ్యవస్థకు వారి తల్లిదండ్రులు చేస్తోన్న సేవ,కష్టించే తత్వాన్ని ఆదర్శంగా తీసుకుని..నిబద్ధత,అంకిత భావం,క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఉషాదేవి, డిప్యూటీ సీపీఎం శిరీష,నారాయణ పేట డీఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 2 : పాలమూరు విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి ఇప్పటివరకు పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి ఈపీఎఫ్ సౌకర్యం ఉన్నం దున ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పించాలని నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కోరారు. బుధవారం యూనివర్సిటీ పరిపాలన భవనంలో వీసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం తోపాటు త్వరలో వేతనపెంపు నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పీయూ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌జీ, ఉపాధ్యక్షుడు పర్వతాలు, రాగిణి, కోశాధికారి రాజేందర్, మధుశిక, రామకృష్ణ, రాఘవేందర్‌గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

భూత్పూర్,ఏప్రిల్ 2: జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా టీయూడబ్ల్యూజే-143 సంఘం పాటుపడుతుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనంతరం మండల నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఆర్.యాదగిరి(నమస్తే తెలంగాణ), గౌరవాధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు(సాక్షి), ఉపాధ్యక్షుడిగా విజయ్‌కుమార్(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా జహంగీర్(మనం), కోశాధికారి కృష్ణమోహన్(మన ఊరు), సంయుక్త కార్యదర్శిగా కృష్ణమోహన్(తెలుగు సత్తా) ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

## బీఆర్ఎస్ నాయకుడి నిజాయితీ

మక్తల్, ఏప్రిల్ 2: నర్వ మండలం లంకాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు జనార్దన్ నిజాయితీని చాటుకున్నారు. బుధవారం ఉదయం దమగ్నాపూర్‌కు చెందిన సాయికుమార్ వ్యక్తిగత పని నిమిత్తం నర్వ మండల కేంద్రం మీదుగా వెళ్తుండగా.. పర్సు రోడ్డుపై పడి పోయింది. లంకాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు జనార్దన్ నర్వకు వస్తుండగా.. రోడ్డుపై పడి పోయిన పర్సును గుర్తించాడు. పర్సులో రూ.పది వేలు, ఏటీఎం కార్డులు ఉండడంతో వెంటనే నర్వ పోలీస్‌స్టేషన్‌లో జమిందార్ ఆంజనేయులుకు అప్పగించారు. పోలీసులు సాయికుమార్ వివరాలను తెలుసుకొని ఆయనకు రప్పించి పర్సుతోపాటు నగదు, ఏటీఎం కార్డులు అందజేశారు. జనార్దన్‌ను పోలీసులుఅభినందించారు.

## ఉరేసుకొని వ్యక్తి మృతి

మూసాపేట, ఏప్రిల్ 2: రోడ్డు పక్కనున్న చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికులు, ఎస్సై వేణు కథనం ప్రకారం.. అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌కు చెందిన గొల్ల శివ(32) కూలీ పనులు చేసేవాడు. మంగళవారం కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి బుధవారం తెల్లవారుజామున మూసాపేట మండలంలోని కొమిరెడ్డిపల్లి శివారులో సోలార్ భూమి వద్ద ఉన్న గేటు సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న చెట్టుకు ఉరేసుకొన్నాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. భార్య భోగం పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతిడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జడ్చర్ల టౌన్/బాలానగర్, ఏప్రిల్ 2: స్మార్ట్ ఫోన్లు విని యోగిస్తున్న వారందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ సూచించారు. జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బాలానగర్‌లో ఎస్సై లెనిన్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య, సైబర్ విభాగం సిబ్బంది , అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనాథలను అధికారులకు అప్పగింత

మరికల్, ఏప్రిల్ 2: మండలంలోని బుడ్డెగాని తండాకు చెందిన డేగవత్ లక్ష్మి మార్చి 22న మృతి చెందింది. లక్ష్మికి కుమార్తె రేణుక, కుమారుడు మహేశ్ బాబునాయక్ అనాథలుగా మిగిలారు. పదిరోజులపాటు తండావాసుల సంరక్షణలో ఉన్న చిన్నారులను బుధవారం శిశుసంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు. బుధవారం తండాలో ప్రజలతో బాల బాలికల సంరక్షణ కమిటీ లిగల అడ్వైజర్ కవిత, పోలీసుల సమక్షంలో పూర్తిస్థాయిలో విచారణ చేసి చిన్నారులను శిశు సంక్షేమ కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుడ్డెగాని తండా మాజీ ఉప సర్పంచ్ భాస్కర్‌నాయక్ తల్లిదండ్రిని కోల్పోయి చిన్నారులను అక్కున చేర్చుకున్న శిశుసంక్షేమ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లక్ష్మీ అంతక్రియాలకు సేకరించిన చందాల్లో రూ.27వేలు మిగలడంతో ఆ డబ్బును శిశు సంక్షేమ శాఖ అడ్వైజర్ కవితకు తండావాసుల సమక్షంలో అందజేశారు.

## ఇసుక రవాణాను అడ్డుకున్న పోలీసులపై దాడి

మూసాపేట, ఏప్రిల్ 2: రాత్రిళ్లు ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతుందని చెప్పడానికి నిదర్శనం అడ్డాకుల కోవ దానికి వెళ్లిన పోలీసులపై దాడి చేయడమే. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మూసాపేట ఎస్సై వేణు కథనం ప్రకారం.. గత నెల 28న రాత్రి సమయంలో మండలంలోని కొమిరెడ్డిపల్లి వాగునుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు డ్యూటీలో ఉన్న ఓ కానిస్టేబుల్‌పైకి ఇసుక నింపుకొని వెళ్తున్న విజయ్‌కుమార్ బొలేరోతో రఘు, అచ్యుత్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి తప్పించుకొని వెళ్లారు. అప్పటి నుంచి ఆ వ్యక్తి పరారీలో ఉండగా.. బుధవారం పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# పాపన్నగౌడ్ పోరాట పటిమ ఆదర్శం

పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 2: బడుగు బలహీన వర్గాల ప్రజలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నగౌడ్ వర్ధంతికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు పాపన్నగౌడ్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, వార్డెన్ మంజుల, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పాపన్నగౌడ్ సేవలు స్ఫూర్తిదాయకం

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నగౌడ్ ఉద్య మించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమని ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్‌బెల్ట్‌లో పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ చూపిన బాటలో బహుజనులు ముందుకెళ్లాలన్నారు.

### గండీడ్ మండలంలో..

గండీడ్, ఏప్రిల్ 2: మండలంలోని వెన్నాచేడ్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్ర హానికి పాపన్న గౌడ్ సంఘం అధ్య క్షుడు కోడూరు దత్తు గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, రవి గౌడ్, నాయకులు జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చెన్నయ్